ఆంధ్రభూమి వినోదాన్యనోదాయ

ఆదివారం 1-7-1973

(గతవారం తరువాయి)

జ్ఞాన్‌లో డెట్టకు నీళ్లు పోసూంటే పోస్ట్‌మెన్ ఉత్తరం అందించేడు. ఆశ్చర్యంగా విప్పింది కల్పన.

"ప్రియమయిన వదినగారికి:"

శంకర్ ఏనమ్రంగా నమస్కరించి: అన్నయ్య బార్డ్గా హోదాలో పెద్దబారణలూ వయసులో నాకంటే మీరు చిన్న వారు కాబట్టి సాహసించి కొన్ని మాటలు చెప్పదలుచుకున్నాను"—

ఆఖరి మాట గొక్కి పలికింది

"నీకేం పిచ్చెక్కలేదుకదా!"—

అతని వాక్యం పూరికాకముందే "పిచ్చెక్కకుండా ఉండడానికే నా పయత్నాలన్నీ తీరా పిచ్చెక్కిపోతే, అమెరికాదాకా ఎందుకు? ఎర్రగడ్డలో సీటుకోసం ప్రయత్నిస్తే చాలు"

"నేను సీరియస్‌గానే అడుగుతున్నాను కల్పనా!"—

నేనూ సీరియస్‌గానే అంటున్నాను సార్! అయామ్ నాట్ జోకింగ్" అతని ముఖమైనా చూడకుండా జవాబిచ్చింది.

"నా వైపు చూసి మాట్లాడుకల్పనా! నా ఉనికి నీకంత దుర్భరంగా ఉందా?"—

ఆమె ఒక క్షణం ఆగింది.

"చూడండి మీరే ప్రశ్న వేసుకుంటూ దానికి మీరే జవాబు చెప్పుకుంటూంటే నేనేం చెయగలను?"—

"కల్పనా నీ ప్రయాణానికి నేనసలు అంగీకరించకపోతే?"

పెటకారంగా నవ్వింది. "ఎవరి యిష్టాయిష్టాలతోనూ నా కెటువంటి అవసరమూ లేదు"—

అతను రెప్పవాల్చకుండా ఆమెని చూస్తున్నాడు.

కల్పన ఆగకుండా మాట్లాడెసోంది

"మీ కల్పన ఏనాడో మరణించింది. ఈవేళ మీఎదురుగా నిలబడ వాడిస్తున్నది ప్రాణమున్న హృదయంలేని కల్పన. ఇక్కడ ఉన్నంత మాత్రాన మీకెం లాభం లేదు పారెన్ వెళ్ళినంతమాత్రాన ఎటువంటి నష్టమూ లేదు. కాని నాకు మార్పు కావాలి ఈదుర్భరమైన జీవితంలోంచి మహా తరమయిన మార్పు కావాలి. అయినా మీకేం:

(మిగతా రేవ పేజీలో)

అంతా గ్రహించేను ఇకనుంచి నొక్కకంట కనిపెట్టి ఉండండి

నిరయిన జీవితంలో చెంగటమాడకండి

ఎం ఏ లో క్లాస్ వచ్చింది కాబట్టి హాయిగా ఏ లెక్చరర్‌గానో జాబ్ చేయండి లేదా రిసెర్చ్ చేయండి వృధాగా ఇంటోనే కూర్చుని ఆలోచిస్తూ అమూల్యమైన కాలం గడిపేయకండి.

మరీ చనువు తీసుకుని రాసేనని నాకు తెలుసు ఈ విషయాలు మీకు తెలియవని బాధకొద్ది రాసేను. ఉద్యోగం చేయడం, మీకేదో రక్షువయిందని కాదు, మన శ్శాంతి కోసమని. పేపీపెట్టి అయినాసరే ఒకసారి మెసూర్ రండి మా అన్నయ్యని తీసుకుని మావాళ్ళు చూరేరు, మిమ్మల్ని చూసాక మరి మారతారు

నేను రాసిన విషయాలు కాలక్షేపానికి కాదు మరొక్కసారి ఆలోచించి చూడండి మీకే తెలుస్తుంది

ఏవిధంగానయినా మీ మనసునొప్పించే మాటం క్షమించమని ప్రార్థిస్తూ

— శంకర్

ఆ ఉత్తరం పదిసార్లయినా చదివింది కల్పన మనసులో ఏవేవో ఆలోచనలు కలగా పులగంగా ఉన్నాయి. వెంటనే ప్రొఫెసర్ రామారావుగారు గుర్తుకువచ్చారు చదువుకున్న ఆడపిల్లలందే ఆ యనకి చాలా ఇష్టం. ఎం ఏ లో ఉండగా లీజర్ టైంలో ఆయనతో వాదిస్తూ గడిపేది "రిసెర్చ్ చేయమ్మా. లేదా మరోసబ్జెక్టులో ఎం ఏ. చదువు" అంటూండేవారాయన ఆయన దగ్గరికి వెళ్ళి సలహా అడగాలనుకుంది కల్పన

ఆ చదువ్యాహ్నమే ప్రొఫెసర్ గారింటికి వెళ్ళింది.

"రా అమ్మాయీ రా! అంటూ పిలిచి లోపలికి పలుకరించారు రామారావుగారు

ఆయనకు కల్పన గురించి చూచాయగా తెలుసు అగ్ని రగిలిపోయే హృదయంలో గులాబీలు పూయించి అందరినీ ఆకట్టుకునే కల్పనమీద ఆయనకు ప్రత్యేకమైన అభిమానం. ఆడపిల్లలకి అంత మేధస్సు ఉంటే దానికి తగిన ఆదరణ లభించాలి అటువంటి ప్రోత్సాహమే లేనివాడు అతిలివి తేటలే అమెకు శత్రువులావచ్చనేది ఆయన దృఢమైన అభిప్రాయం

"స్టేట్స్ వెళ్ళమ్మా!" అని సలహా ఇచ్చారు కల్పన చెప్పినదంతా విని

ఇంటి వ్యవహారాలని దాటిపెట్టిగుప్పంగా పదిలంగా, తమాషాగా ఆయనకు చెప్పింది తన సమస్య. చెప్పకపోయినా కల్పన తెలివి తేటలని మనసులో అభినందించక లేకుండా ఉండిపోయారు.

"స్టేట్స్"వెళ్ళమన్న విషయం కల్పనకెంతో సంతోషం కలిగించింది

అందులో సాధకబాధకాలన్నీ వివరించి చెప్పారు

స్టేట్స్ వెళ్ళి మళ్ళీ చదువు! చదువంటే మళ్ళీ ఆశ కలిగింది. ఎన్నడూ కలగని ఆనందం కలిగింది శేఖర్ ఏమంటాడోనని సందేహించింది. మళ్ళీ నా స్వవిషయమిది అని సరిపెట్టుకుంది.

"నాకు తెలుసమ్మా నీకు చదువులో ఎంత జిజ్ఞాస ఉందో నేనున్నాను నీకు సహాయం చేయడానికి" అంటూ ప్రోత్సాహ మిచ్చేరు రామారావ్ గారు.

ఆయనదగ్గిర సెలవుతీసుకుని వచ్చేసింది కల్పన ఈ నిర్ణయానికి వచ్చి రెండు నెలలయింది. రిపంగా తన ప్రయత్నాలు చేసుకోసాగింది.

* * *

ఆవేళ ఉదయం ఎనిమిది గంటలకి శేఖర్ వచ్చాడు కల్పన ఎక్కడికివెళ్ళిందో తెలియదని నాయర్ చెప్పగానే ఆశ్చర్యం కలిగింది. ఆమె రాకకోసం ఎదురుచూస్తూ సాగేడు. పరో రెండుగంటలకి హెడ్‌ఆఫీసు దయ్యారంగా ఆడిసూ వచ్చింది వసూనే దిరునవ్వు నవ్వి అతనిపక్కనే కూర్చుంది.

"దేవిగారు ఉదయమే షికారుకెళ్ళారని అనుకోవచ్చా."—

"దేవరతారు తప్పు ఊహించేరు; హెడ్ పోర్ విషయంలో ప్రొఫెసర్‌గారితో మాట్లాడడమని అర్జంట్‌గా వెళ్ళాను"

ప్రశ్నార్థకంగా అమెవంకే చూసేడు.

"మరేం లేదు. స్టేట్స్ వెళ్ళాలనుకుంటాను. అవిషయం గురించి మీతోనే వర గా మాట్లాడాలనుకుంటే దొంగారికి తీరికలేదు— ఎక్కడ ఉంటారో తెలియదు అంతబిజీ. అందుకనే నా ప్రయత్నాలు నేనే చేసుకుంటున్నాను"—

ఆఖరి మాట గొక్కి పలికింది

"నీకేం పిచ్చెక్కలేదుకదా!"—

అతని వాక్యం పూరికాకముందే "పిచ్చెక్కకుండా ఉండడానికే నా ప్రయత్నాలన్నీ తీరా పిచ్చెక్కిపోతే, అమెరికాదాకా ఎందుకు? ఎర్రగడ్డలో సీటుకోసం ప్రయత్నిస్తే చాలు"

"నేను సీరియస్‌గానే అడుగుతున్నాను కల్పనా!"—

నేనూ సీరియస్‌గానే అంటున్నాను సార్! అయామ్ నాట్ జోకింగ్" అతని ముఖమైనా చూడకుండా జవాబిచ్చింది.

"నా వైపు చూసి మాట్లాడుకల్పనా! నా ఉనికి నీకంత దుర్భరంగా ఉందా?"—

ఆమె ఒక క్షణం ఆగింది.

"చూడండి మీరే ప్రశ్న వేసుకుంటూ దానికి మీరే జవాబు చెప్పుకుంటూంటే నేనేం చెయగలను?"—

"కల్పనా నీ ప్రయాణానికి నేనసలు అంగీకరించకపోతే?"

పెటకారంగా నవ్వింది. "ఎవరి యిష్టాయిష్టాలతోనూ నా కెటువంటి అవసరమూ లేదు"—

అతను రెప్పవాల్చకుండా ఆమెని చూస్తున్నాడు.

కల్పన ఆగకుండా మాట్లాడెసోంది

"మీ కల్పన ఏనాడో మరణించింది. ఈవేళ మీఎదురుగా నిలబడ వాడిస్తున్నది ప్రాణమున్న హృదయంలేని కల్పన. ఇక్కడ ఉన్నంత మాత్రాన మీకెం లాభం లేదు పారెన్ వెళ్ళినంతమాత్రాన ఎటువంటి నష్టమూ లేదు. కాని నాకు మార్పు కావాలి ఈదుర్భరమైన జీవితంలోంచి మహా తరమయిన మార్పు కావాలి. అయినా మీకేం:

(మిగతా రేవ పేజీలో)

పెద్దకథ:

అడవిలో ఆంజనేయుడు

—శ్రీమతి మేడం రామసుబ్బమ్మ

ఆ ఊరికి మైలదూరాన ఆంజనేయస్వామి గుడి విగ్రహం—ఏ శిల్పి చెక్కాడో ఎక్కడనుంచి ఏపేరు ఎప్పుడుతచ్చి అక్కడ నిలిపారో మరి—ఎడడుగుల ఎతున అరమనుష్యుడుగా గిరజాలుతున్న జుంగిరులతో పరమ గంభీర స్వరూపంతో స్వామివారి విగ్రహాంచూపరులను ఆకట్టుకొంటి అద్భుత రసంలో ముంచివేసుంది గుడిలేదు ప్రాంగణంలేదు ఆఖరికి ఓచెట్టు నిడనా లేకుండా ఎండకుఎండి వానకుతడిసి ఇసుమంతైనా చెక్కు చెదరని మొక్కవోని గుండె నిబ్బరంతో నిశ్చలంగా నిలిచివున్న ఆ రామభక్తుడి గేసరుని ఎంత పొగిడినా తనివితీరదు!

స్వామివారి పక్కన పదిగజాల దూరాన్నుంచేరలుమార్గంపోతుంది అప్పుడప్పుడూ గూడ్సుబండిని అక్కడ ఆపి ఇంజన్ డ్రైవరో గార్డో ఆంజనేయులవారి విగ్రహానికి దక్కుట రంగులువేసి దిద్దుగులుదిద్ది పోతూ వుండటంపరిపాటి దేవుడు లండలో ఎండటం చూడలేక ఆపల్లెలో కొందరు గుడి కట్టిందాలని చందాలు వసూలుచేశారు కాని ఎక్కడో స్థల పురాణంలో ఉన్నదట ఈ స్వామివారికి గుడి కట్టిపోళ్లవంశం నిర్వంశమౌతుందని! చందాడబ్బు మునసబు తరణమూ 'గుటకాయస్వాహా' చేశారు

ఆ పల్లెలో ప్రతిబాళ్లు ఏదో ఒక దానికి ఆంజనేయస్వామికి మొక్కుబడులు చెల్లిస్తుంటారు కొబ్బరికాయలుకొట్టి వడపప్పు పానకం సమర్పిస్తుంటారు. కొబ్బరికాయ ఉడుబట్టల కర్పూరం అగ్గిపెట్టె వళ్లెంలో పెట్టకొని ఎవరైనా స్వామికి మొక్కుబడి చెల్లించుకునేందుకు బయలుదేరినప్పుడు ఆ దమూపాచూచితిపాలి పల్లెలోని పిల్లలంతా వానర సైన్యంలా ఆయన వెనకాలే బయల్దేరతారు పాచినోళ్ల పిల్లలు, చింపిరిజుట్టు పిలలు, చీపిరిశళ్ల పిలలు చిరిగిన పేలికల పిల్లలు చీమిడిముక్కుపిల్లలు దెమటకంపు పిల్లలు, గోచిపాతరాయుళ్లు, దిగంబరులు — అంతా పిలల పిల్లవాగు కోలాహలంగా సాగుతుంది. భక్తుని మదనులు తొక్కుతూ ఇటూ అటూ తిరి తొక్కుతూ—

భక్తునికి ఓర్పెక్కువ. ఆయన స్వామి ఎదుటఉండే పెద్ద దగుడు లావిలో అటుడుగున పాడబడి కుపుగొట్టే నీటిలో స్నాన చేసినతర్వాత అక్కడ్డుతే పిలల్లో ఇమ అవుతాడు పిలల బీరకాయ పీచులో విగసాగుటూ మూడుచుట్టు తిరిగి, పూడుబతీలు వెలిగించి స్వామివారి పాదాలదగిర విరిగిన చిప్పెరగడ్డిలో దోపుతాడు పమిదలో ఓంతెడు నెయ్యిపోసి వతిసరిపి వెలిగించి ఎదం పెన్న తిన్నారాతి గూటిలో ఉంచుతాడు ఇ తవరకూ ఆ కార్యక్రమాల్ని రంట్లో ఒతి పెటుకొని నిశ్శబ్దంగాచూస్తున్న పిల గుంపులో కోలాహలం పారంభమౌతుంది ఇంతలో భక్తిభావుడి స్వామికి దండంపెట్టి చెంపలేసుకొని పెమీది కండువ నడుంకుబిగించి చెంకాయచేలికి తీసుకుటాడు పిలలు ఒకరిమీది కొకరు ఎక్కి ఎక్కి నిక్కి నిక్కి చూసారు! రాబ్! చెంకాయ పగిలినధ్వని టపాసుకాయ పేలినట్టు పిలల చెవిలోనికిదూరి గిలిగింతలు పెడుతుంది.

భక్తుడు కొబ్బరికాయలో సగం పళ్లెంలో పెటుకొని మిగతాసగం రాతిపీట నల గ్గొట్టి ముక్కలు ముక్కలుచేస్తాడు వాటా పరణం ఆకస్మాతుగా యుద్ధరంగ మవుతుంది సామీ సామీ!దొరా దొరా! అయ్యా! అయ్యా! నాకు-నాకు యమ తొక్కిడి! తోపిడి! అరుపులు! ఏర్పులు! చిన్నచిన్న బెంబాల్లాంటి చేతులు, పసిగిరకపాము తలకాయల్లాంటి చేతులు భక్తుని మొగుటూ చుట్టుకుంటాయి ముప్పెనలైమంది పిలలకు భక్తుడు సిన క్షపాంగా పసాదం పంచుతాడు చి తగింతంత కొబ్బరిపంకు తలా ఇత నోట్లో పడుతుంది నమిలితే అయిపోతుందని భయపడి దవడనే పెటుకొ నీరసంగా తలోదారిన పరిపోతారు పాప పిల్లలు!

ఈ పిల్లలు దిక్కుమాలిన బాకు కాదు గల్లీదండ్రి అంటూన్నారు బాకు రెక్కలు ముక్కలయ్యేలా పగలూ రాతి పడపడి పగిసి కామందుల గడెలూ గరిసెలూ నిండిసారు. తాళ్ల రకం నికరన్నా చూడరు వాళ్లకిదక్కే ప్రతిఫలం ఒక్కపూటకే లోటాబొట రోగంవస్తే పస్తు, పనిలేకుంటే పస్తు జానలు కుదుసుంటే పస్తు! అసలు కుదవకపోతే పస్తు! కామందులకు కోపవసే సు-వాళ బతుకే వస దెన పస్తు అ రాని మాల మాదిగలు! హరిజనులు! గొప్పకు ంవారి దృష్టిలో అరిజనులు!— అలాంటి దౌర్భాగ్యుల పిలలు-ఈ పిల్లలు-పక్కి లలు ప డిపిల్లలకన్నా హీనంగా బతుకుతున్నా . పేదరికపు బురద గుంటలో పుట్టి కమికీటకాలు!

ఆ యిరిని పరిపాలించేది ఆంజనేయ స్వామి-అ . అ అరూరిపాలించేది ఇద్దరు స్వాములు ఒకడు మునసబు-రె దొరాడు! కరణం ఒకడు జాస్మామల్లో తడేలు అయిన ఇంకొకడు మోసగాళ్లలో గుంట నక్క! తగాదాలు స్పష్టి చేది వాళ్ల-తగాదాలు తీర్చేది వాళ్ల-బుల్లి జెపిందా న్యాయం తీర్పిందే తీర్పు కాదన్నాడు గాడి! బొన న్నాడు అవు!

* * *

పందొమ్మిదేళ్ల రాధ స్వామి ముందు నిలబడింది. తదేకంగా స్వామివైపు చూస్తోంది అంతకుముందురోజే స్వామికి రైలు వాళ్ల రంగులువేశారు ఉదయకాలపు సూర్యకిరణాల కాంతిలో తళతళ మెరిసిపోతున్నది స్వామివారి విగహం స్వామి పాదాలవద్ద పడివున్న కుంకుమతిసి అమ నుదుట దిద్దుకుంది ఊరివెళ్ళకపోకముందే అసలు పలకు కాస్త దూరంగా అంటరాని వాళ్ల గుడిసెలు దీనంగా పడి వున్నాయి. ఆమె నిట్టూర్పింది మాలపల్లె ఎడంగా ఉన్నందుకుకాదు అందరికి దూరంగా తానూ తాతయ్యా జీవిసున్నందుకు మాల మాదిగలెయ! బాగు తలెత్తుకుని ఉరో ఉగ్గడ మరి తానా అపూరి బాయలదగ్గరా! పోదు పోలేదు ఎందేత! తాను చేసిన పాప ఏమిటి! తాతయ్య చేసిన నేరం ఏమిటి! రాధ కన్నుల్లో అశువులు పొంగాయి.

తన తాన్న పెద్ద చదువులదివి హరిజనుల అమ్మాయిని చెయ్యాలనుకుంటే పట్నంలో పెద్ద ఉద్యోగంచేసుకుంటూ తాను ఎదటం రెండేళ్ళలోగానే పెదుపుపాటులో తమ యిల్లు కూలిపోయిందో అమ్మానాన్నా మరణించినతర దురదృష్టవశాత్తు తాను కప్పు కింపపడి ఎలాగో బతికడం తర్వాత తాతయ్య దిక్కులేని తనను తెచ్చుకొని పెంచటం—ఈ కథ రాప పీరమ్యభెప్పగా ఎప్పుడోవన్నది ఎన్నోసార్లు ఆకథనే ఎలా తాను మననం చేసుకోనేది రాధ. తనను పెంచటంలో మొదట మొదట తాతయ్య ఎదుర్కొన్న ఇక్కట్లనుగూడా ఆనోటా ఈనోటా విన్నది రాధ మాల పిల్లకన్నపిల్లను తెచ్చుకొని పెంచుకునేందుకు పూరి పెద్దలు ఎవ్వరూఒప్పుకోలేదట! ఎక్కడో అనాథ శరణాలయంలో పడవెయ్యమని కరణం, సలహాయిచ్చారట! నిలాంటి పెద్దలు చెయ్యదగిన పని కాదయ్యా!అని మునసబు చెవిలో కట్టుకు పోరాడ! తాతయ్య చొక్కమైన ఖాళ్ళబడినా వాళ్ళందరిమాటలూ ఎగరగొట్టేశాడట! మాల దాసికి పుట్టినా పుడిచినవాడు వాకొడుకే పొలం ఎదైనా ఉన్నగింజ వేస్తే జొన్న మొక్కే పుడుతుందిగాని కొత్త గడ్డి మొలవదు-కాబట్టి ఈ పిల్ల నా మనమరాలు. దిన్ని నేను దూరం చేసుకోలేను అని తాతయ్య వాదించాడట కరణం ఇ-కా ఏవో నీకులు వలింత లొయ్యాట్ట. తాతయ్య పులిలా గర్జించి ఇందెం తెంపి అవతలపారేసి "ఇంకెం అద్దుందోయ్" అన్నాడట నువ్వు నరకానికోపోతావన్నాడట కరణం.తాతయ్య నవ్వుతూనే వాతపెట్టాడట కరణానికోదరో నెను నరకానికిపోతేపోతానుగాని నువ్వెక్కడికి పోతావోదెప్పు. మాల సుగ్గకి నువ్వు పుట్టించిన పిల్లాణి ఎక్కడికి పంపావో దెప్పు! లేకపోతే దాన్ని పోగొట్టేందుకు నువ్వు నాలుమందు లిప్పిస్తే అది వాతంకమ్మచ్చిందే అదెక్కడికిపోయింది! నిపటరా నారు నీటు బెప్పేవు?" జనమంతా పోగయింది. కరణంనొట్లో తడులేదు.అంగ

(మిగతా రేవ పేజీలో)

నిష్ఫలమైన కడెం ప్రాజెక్టు

ఆరు కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి కట్టిన కడెం ప్రాజెక్టు కింద సాగు కావాల్సిన ఆయకట్టులో అర్ధ భాగానికి కూడా అక్కరకు రాకున్న గత మూడు సంవత్సరాల నుండి పంటలు లేక రైతులు తీవ్రమైన యిబ్బందుల్లో పున్నారు యిప్పటికీ యిరవై రైతాంగం పరిస్థితులు అనిశ్చితంగానే వున్నది కారణాలేమిటి? ప్రాజెక్టు పరిత రైతాంగం యొక్క నేటి యదార్థ పరిస్థితులు పరిశీలించిన యెడల హ సవాలు బయట పడగలవు. కడెం రైతు యొక్క వాస్తవ సమస్యలను పక్షపాత దృష్టికి, పక్షుల దృష్టికి తెచ్చుటయే ఈ వ్యాసం యొక్క ముఖ్యోద్దేశం.

బృహత్తర గోదావరీ నదీలోయ ప్రాజెక్టులో అంతర్భాగంగా గోదావరి ఉత్తర కాల్వ ప్రాజెక్టు పేరుతో కడెం వాగుపై యీ ప్రాజెక్టు కట్టబడింది. 1958 లో యీ ప్రాజెక్టుకు గండ్లు పడటంతో 1964 ప్రాంతం నుండి పాక్షికంగా నీరు వదలుచున్నారు. కడెం రిజర్వాయరు స్వయం పోవకమింది కాదు. ఉత్తర కాల్వ ద్వారా గోదావరి నీటిని రిజర్వాయరు లోనికి నింపుతూ ఉంటేగాని ప్రాజెక్టు ఆయకట్టుగా నిర్ణయించిన లక్ష్యపర ఏకరాలు సాగుకాదు కాని నదీజలాల వివాదం సాకుగా చూపించి తొలుత నిర్ణయించిన ఆయకట్టు ప్రాంతాన్ని కుదించి 66 వేల ఎకరాలకు నీటి పారుదల నిమిత్తం కాల్వలు తవ్వటం జరిగింది.

వాస్తవంగా యీ 66వేల ఎకరాలకైనా నీరు ఇవ్వగల్గుతుందా యీ ప్రాజెక్టు? కేవలం 20-26 వేల ఎకరాలకు మించి సాగు కావటం లేదు. రిజర్వాయరు స్థోమత ననుసరించి ఆయకట్టు ప్రాంతాన్ని రివైజ్ చేసి స్థిరీకరించవచ్చును

పలూరుపల్లి రంగారావు

అలా చేయకుండా మొత్తం అన్ని కాల్వలకు నీరు వదుల్తున్నారు ఆయకట్టులో మూడవ వంతు కల్గిన 42 డిస్ట్రిబ్యూటరు క్రింద 20 వేల యకరాలకు గాను కేవలం 2 వేల ఎకరాలు మాత్రం సాగు చేయబడుతున్నది 30-42 డిస్ట్రిబ్యూటర్ల మధ్య 24 వేల ఎకరాల ఆయకట్టుకుగాను 10-12 వేల ఎకరాలకు మాత్రం నీరందుచున్నది. ఎగువ ప్రాంతంలో 10-12 వేల ఎకరాలు సాగుకు వచ్చింది 37 నెం కాల్వ వరకు నిర్మల మంచిర్యాల రోడుకు పై ప్రాంతములో నీరు అందగల్గుచున్నది దిగువన నిండక సాకు చేయటం సాధ్యం కావటం లేదు

రైతులు యీ ప్రాజెక్టును నమ్ముకొని కొన్ని లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి, అమూల్యమైన తమ శ్రమను వెచ్చించి తమ ఆయ కట్టు భూములను అభివృద్ధి పరచుకున్నారు యీ ప్రాజెక్టు గ్యారంటీపై భూమి తనఖా బ్యాంకు, స్టేటు బ్యాంకు కో-ఆపరేటివ్ సొసైటీలు లక్షలరూపాయలు అప్పులు రైతులకు ఇవ్వటం జరిగింది ప్రతి సంవత్సరం పానలు వదలగానే అన్ని కాల్వలకు నీరు వదలటం చేత అత్యంత ఆశకితో రైతులు సాగుచేయటం, సద్వినియోగంగా నీరందనందున పైర్లయెండిపోయి ఆశలు నిరాశ కావటం ప్రతి సంవత్సరం జరుగుతోంది అనేక పర్యాయములు ప్రభుత్వం దృష్టికి యీ సమస్యను తేవటం జరిగింది. మాజీ నీటిపారుదల శాఖామంత్రి శ్రీ సీలం సిద్ధారెడ్డి యీ ప్రాంతం శాసన సభ్యులు మాజీ మంత్రి కీ శేషులు జె. వి. నరసింగరావు సమక్షంలో 1968లో రైతు ప్రతినిధి వర్గాలు యీ విషయమై చర్చించటం జరిగింది. 25 వేల ఎకరాలకు మించి సాగుకు నీరివ్వటం సాధ్యం కాదని ఆ నాటి ప్రాజెక్టు ఏ దబ్బు డి. ఇంజనీర్లు ఖండితంగా చెప్పి వున్నారు. ఆయకట్టును వెంటనే సెటిల్ చేసి పరిచయగలమని మంత్రులు వాగ్దానం చేసియున్నారు. కాని యింత వరకు యెలాంటి చర్యగాని కల్పించక్కుండా రైతులను నమ్మించి గొంతుకలు కోస్తున్నారు

కడెం రిజర్వాయరులో 105 అడుగుల వరకు నీరునుఆపవచ్చు. ప్రాజెక్టు అదికార్లు 90 అడుగులకు మంచినీటిని నిల్వ చేయటానికి బాధ్యతతీసుకోటానికి సిద్ధంగాలేరు లీకేజీల వల్ల చాలా నీరు వృధా పోతున్నది పైగా రిజర్వాయరులో 75అడుగులు వరకు డెడ్ వాటర్ (నిల్వ నీరు) ఉంటుంది యీ నీటిని కూడా ధవళేశ్వరానికి వదలటం జరుగుతుంటుంది గతంలో ఈ విషయమై రైతాంగం నీరు వదలకుండా ప్రాజెక్టువద్ద సత్యాగ్రహం చేశారు అప్పటి ముఖ్యమంత్రిగారైన కాసు బ్రహ్మానందరెడ్డి జోక్యంచేసుకొని యికముందెన్నడూ ధవళేశ్వరానికి కడెం రిజర్వాయరు నుండి నీరు వదలటం జరగదని హామీ నిచ్చియున్నారు. ప్రధాన కాల్వ ద్వారా 11 అడుగుల నీటిని పారుదల చేయాల్సి వున్నా 9 అడుగులు మించి నీరును పారించిన యెడల పెద్ద కాల్వకు గండ్లుపడే అవకాశం ఉన్నది. ఎవుడెవడో మంత్రులు గాని, ఉన్నతాధికారులు గాని యీ ప్రాంతంలో పర్యటనకు వచ్చినప్పుడు అన్ని కాల్వలో నీరుండాలని ఎక్కువ వదులుతారు యిలా చేయటం వల్లనే 1970-71 వంట కాలంలో మెయిన్ కాల్వకు గండ్లు పడ్డాయి అందు వల్ల రైతాంగం తీవ్రంగా నష్ట పడ్డారు హెడ్ స్లూయిజ్ వద్ద 9 అడుగుల నీరున్నప్పుడు 42 డిస్ట్రిబ్యూటరు వద్ద కనీసం 4అడుగుల నీరు ఉండాల్సిరాగా అది అడుగులలో మాత్రమే నీరుంటుంది. పై తూము ఇ

(మిగతా రేవ పేజీలో)

"సుదక్షిణాపరిణయం"

తెనాలివారు సాహితీలోకంలోస్వసిద్ధులు. తెనాలి పేరెత్తగానే చమకు జ్ఞాపకానికి వచ్చేవారు పాండురంగ మాహాత్మ్యాది ప్రబంధ నిబంధనాదైన 'రామకృష్ణ కవి' ఈయన తమ్ముణ్ణని చెప్పుకున్నకవి ఒకడున్నాడు. అతడే తెనాలి అన్నయ్య ఈయన సహజశేవాధార సంపన్నుడు ఈ అన్నయ్య వ్రాసిన ప్రబంధమే 'సుదక్షిణా పరిణయం.' సరస సాహిత్య సౌహిత్య పరత పరిదవింపబడ్డ ఈ ప్రబంధానికిఅర పీఠి కొనేటి రామరాజుకు మంత్రిత్వం నెరపిన పులిజాల సోమయ్య కృతపతి

ఈ సుదక్షిణాపరిణయం ఐదాశ్వాసాల ప్రబంధం. కథ దిలీపునికి సంబంధించింది ఈ కథకు వక్తఅగస్యుడు శోత శ్రీరామచంద్రుడు ప్రబంధరితి యిందులో ప్రస్తుతము ప్రబంధానికి ప్రకృష్టత్వాన్ని, ప్రాణాన్ని ప్రసాదించి పదికాలాల పాటు నిలిపేవి రెండు 1 దత్కనికథ 2 చిక్కని కవిత. ఇందలి కథను స్థాలీపులాక న్యాయంగా సందర్శింతాము

ఒకనాడయా ధ్యశీలికథ శాముజ్జిసందర్శి స్తెంబలగన్యుడు. అసమయంలోఅగస్త్యుడు రత్నచూడామణారాతి రజ ధరిత్రిని దునిమిన మీ తాతయగు దిలీపుని నుతించి, రావణ ధ్వంసివగునినుం బ్రజుతిసేయ వలయు నంటూ పొగడుతాడు కథకు బీజావాపం జరిగింది. అప్పుడు శ్రీరాముడు 'రత్నచూడుణ్ణి దిలీపుడేరీతి గెలిచె-

ఇరివెంటి వేంకటరమణ

తత్కథ తెలుపుమని అడుగుతాడు కథ ప్రారంభం అవుతుంది.

అంశుమంత భానుమతీ దంపతులు కొంత కాలానికి పిల్లలు కాలేదు సంతానం పొందాలని రాజ్యాన్ని మంత్రులపై పెట్టి మేరు పర్వతంకడకు వెళ్ళి శివుణ్ణిగురించి తపస్సు చేస్తాడు శివదంపతులు తపట వేషధారులై అంశుమంతుని కడకు వస్తారు శివుని పరీక్షకు తాపతాడు అంశుమంతుడు పరమేశ్వరుడు మెచ్చుకొని పుత్ర భిక్ష పెడతాడు తన పాపపళాన్ని యిచ్చి పుట్టిన వాడ కిది యివ్వమంటాడు ఒక శుభ ముహూర్తాన దిలీపుడు పుడతాడు క్రమంగా బాల్య కౌమారావస్థల దాటి యౌవనావస్థను చేరతాడు యుక్త వయస్సు వచ్చిందని అంశుమంతుడు దిలీపునికి పటం కడతాడు కొద్ది రోజుల తర్వాత విన్నపోయిన వదనంతో ఇంద్రుడు దిలీపుని కడకు వస్తాడు రత్నచూడ దనుజుని చేత తనకైన పరాభవం వివరిస్తాడు దిలీపుడు రత్నచూడునిపై దండ యాత్రా సన్నాహంచేస్తాడు ఇంలో మాతలి వచ్చి జయంతుడు రత్నచూడుణ్ణి జయించాడన్న వార చెబుతాడు అక్కడ దిలీపుడు అప్పుడు "రత్నచూడుడెవడు? అని ప్రశ్నిసే ఇంద్ర సూతుడు వాడి చరితను పూస గుచ్చినట్టు వివరిస్తాడు దిలీపుడు తిరిగి ఆ రాక్షసుడు మీపె దండెత్తి నట్టయితే నేనే వచ్చి వాణ్ణి అణుస్తానని మాటిచ్చి ఇంద్రుణ్ణి నాకానికి పంపించి వేస్తాడు.

(ఇంకా ఉంది)

ప్రజల అత్యధిక సౌకర్యార్థం

కెనరా బ్యాంక్

నారాయణగూడ, హైదరాబాదు బ్రాంచిలో

2-7-1973వ తేదీ సోమవారం నుండి

దిగువ తెల్పిన విధంగా తమ వ్యాపార వేళలను మార్చుచేస్తున్నారు.

వారం రోజులు : ఉదయం 9-00 నుండి 1-00 గంట వరకు

శనివారాలు : ఉదయం 9-00 నుండి 11-00 గంటల వరకు

వారపు సెలవు : ఆదివారం

కెనరా బ్యాంక్

హెడ్ ఆఫీసు బెంగుళూరు-560002

ఇండియా అంతటా 400 పైగా బ్రాంచీలు కలవు

6 గుణకారి మందులు

జలుబులకు

జోరైన చికిత్స

రబెక్స్

అతి త్వరగా జలుబును పోగొట్టుటకు—ముక్కు దిబ్బడను పోగొట్టుటకు, రొమ్ములో బిగువును విడగొట్టుటకు, దేహంలో వేడిని హెచ్చించుటకు —ప్రత్యేకంగా సూత్రీకరింపబడింది.

జలుబులు చేయకమానవు—జలుబులను పోగొట్టక మానదు రబెక్స్

20 గ్రాముల మరియు 65 గ్రాముల సీసాలలో, 6 గ్రాముల డబ్బాలలో దొరకును.

కేశరి—కర్పూరము; నట్‌మెగ్—జాజి

everest/616a/ACW/12

నిష్ఫలమైన కడెంప్రాజెక్టు

(8వ పేజీ తరువాయి)

మాయటం ద్వారా వందల కాల్వలకు నీరు చూపించి రైతుల కళ్ళ నీళ్ళు తుడుస్తున్నారు అధికార్లు పబ్లిక్ వర్క్స్ అధికారి భూస్వాముల వొత్తిళ్ళకు లొంగి వారి తాలూకు పొలాలకు పొంతాలకు ఏరిసారు వాస్తవంగా యీ ప్రాజెక్టు నీటి కంట్రోలు రాజకీయ నాయకులు అనబడే కొద్ది మంది స్థానిక భూస్వాముల చేతుల్లో వున్నది అంటే అతిశయోక్తి కాదు

గోదావరి ఉత్తర కాల్వ ప్రాజెక్టును రద్దు చేయటం వల్ల కాళేశ్వరం వద్ద నున్న గోదావరి మాటు నుండి కడెం రిజర్వాయరు లోనికి నీరు మళించ వలసిందిగా ఇచట రైతాంగం కృషిచేయటం జరిగింది ప్రత్యేక కాలువలు తవ్వకుండా పాత కాల్వను మరమ్మతు చేసి కడెం రిజర్వాయరులోనికి కాల్వను కలపుటచే నిష్ప్రయోజనమైంది అధికారపార్టీ వారి నా రాజకీయ నాయకులు కడెం రైతును "బలి పశువు" చేశారు

కేంద్రంలోను ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్రలోను అధికారంలోనున్నది కాంగ్రెసు ప్రభుత్వాలే కదా! నదీ జలాల వివాదం ఇంకెన్నాళ్ళు పొడగిస్తారు? కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం మధ్య వైరుధ్యాలు సృష్టించి సమస్యలు పరిష్కారం కానీయకుండా ఉద్దేశపూర్వకంగానే చేస్తున్నది ఫలితంగా కేంద్రం రాష్ట్రాలపై తన అధికారాన్ని రుదిరాష్ట్రాల స్వేచ్ఛను హరిస్తోంది ఇటు రాష్ట్రాలు కూడా తమ తమ రాజకీయ అవసరాలకు యీ సమస్యను వినియోగించుకొని పోరాటం సాగిస్తున్నారు కపట నాటకాలలో ప్రజలను మోసం చేస్తున్నారు యిట్టి ఫలితాన్ని కడెం ఆయకట్టు రైతులు ప్రత్యక్షంగా అనుభవిస్తున్నారు

గోదావరి నదిపై పోచంపాడు వద్ద ప్రాజెక్టు కట్టబడుతున్నది ఈ ప్రాజెక్టు నుండి కడెం రిజర్వాయరుకు మొదటి దశలోనే కాల్వను కలపటం సాంకేతికంగా అసాధ్య కాదు ఇప్పటికే అభివృద్ధికాబడి పలసాయం రాని కడెం ఆయకట్టుకు నీటిని గ్యారంటీ చేయటం నైతికధర్మం—న్యాయం కడెం ఆయకట్టు 65 వేల ఎకరాలు సాగుకాగా మిగిలిన నీటిని దక్షిణ కాల్వ ఆయకట్టుకు యివ్వాల్సి వుంది. కానీ యీ జిల్లా నాయకత్వం వ్యక్తిగత స్వార్థాలకు, పదవులకు అమ్ముడుపోవటం వల్ల కడెం రైతు విస్మరింపబడ్డాడు రైతాంగాన్ని సమీకరించి పక్క ఉద్యమాన్ని నిర్వహించకపోతే యీనాటికి యిదార్థ ఎవయాలను ప్రజలకు తెలియనీయకుండా మభ్యపరుస్తున్నారు

యిప్పటికీ వరుసగా మూడు సంవత్సరాల నుండి పంటలు లేవు అయినా అప్పులు శిసులు జప్తుల సీగా వసూలు చేసుకపోయారు ఆయకట్టును నిర్జయించకుండా, అప్రకటితంగా, అనధికారికంగా ఛేదించి యిట్టి స్థితిని 80 నుండి కాల్వ వరకు పొడిగించటానికి కుట్రలు జరుగుతున్నట్టు తెలుసోంది. అంటే దాదాపు 45 వేల ఎకరాల ఆయకట్టు భూములకు నీటి గ్యారంటీ లేదు కాని ప్రభుత్వం యిచ్చిన బాకీలను మాత్రం వసూలు చేసుకుంటారు రైతులు తమ స్వంత పనరపె పడి చేసుకున్న భూములకు నీటి పన్ను వసూలు చేస్తారు రైతాంగాన్ని యింకెన్నాళ్ళు, యీ దురన్యాయానికి, దోపిడీకి గురి చేస్తారు? గవర్నమెంటు నిర్ణయించిన ధరలకు రైతులకు రసాయనిక ఎరువుల దొరకటంలేదు కాని బ్లాక్‌మార్కెట్టులో మాత్రం పుష్కలంగా దొరుకుతుంది అమాయకులైన రైతులు పరిహారాన్ని పరీక్షకు పెట్టటం జరగని పని ఇప్పటికైనా ప్రభుత్వం కదలి నీరు ఇవ్వగలిగిన తవరకి ఆయకట్టును ప్రకటించాలి మిగిలిన రైతాంగంపై ఉన్న అన్ని రకాల అప్పులను రద్దు చేయాలి. గోదావరి ఉత్తర కాల్వను పునరుద్ధరించి కడెం రైతాంగ హక్కులను కాపాడాలి. లేదా రాగల ఫలితాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వుంటుంది.

ప్రజల సొమ్ములో ప్రజాధికార పెట్టి ప్రాజెక్టులు కడుతున్నారు. కానీ పంటలు మాత్రం ఆశించిన అంచనాలకు అందదూరంలో ఉన్నాయి. సంకుచిత రాజకీయాల వల్ల ప్రభుత్వ దివాళాకోరు విధానాల వలను నేడు తిండిగింజల కొరకు విదేశాలను బిచ్చమడగాల్సిన దుర్గతిపట్టిది ఆరు కోటరూపాయలు ప్రజాధనంవెచ్చించి కట్టిన కడెం ప్రాజెక్టు ప్రత్యక్ష నిదర్శనం కడెం ప్రాజెక్టు విఫలత జగమెరిగిన సత్యం ప్రజాధనం యిలా వృధా కాబడినా యీ ప్రాజెక్టు నిర్వహణాలను పస్తావించిన ప్రతిపక్ష పార్టీ ఏదీ కానరాదు— పార్లమెంటు, అసెంబ్లీ సీటుల్లాంటివి పొందటానికి పడే తాపత్రయంలో కతంశమైనా ప్రజా సమస్యలపై పట్టింపు లేనందువల్లనే "కళ్ళం లేని గుఱ్ఱం"గా తయారైంది పాలక పార్టీ అందువల్లనే వారు తమ సంకుచిత స్వార్థ రాజకీయ విధానాలను అగిసున్నారు యిప్పటికైనా ప్రతిపక్షాలను కడి ఒక ప్రతినిధివర్గం వచ్చి యీ ప్రాజెక్టు వ్యవహారాలను యిచ్చట రైతాంగదుస్థితినిస్వయంగా పరిశీలించిన యెడల ప్రజల యెడల తమ కర్తవ్యాన్ని నెరవేర్చిన వారవుతారు

అగమ్యలో ఆంజనేయుడు

(8వ పేజీ తరువాయి)

వస్త్రం పిదిలి సుకొని బుజాన వేసుకుని తోకముడిచి ఇంట్లోకి పారిపోయ్యాడట!

కరణం గుంటకెక్కినా మునసబు తోడేలైనా తాతయ్యను ఎదుర్కొనే ధైర్యం లేదు తాతయ్య ఎంచికి మంచిగానే చదును ఎదుర్కొనవలంలో చంద ప్రచండుడు అయిన ఆ పూరికి వెళ్ళాడు ఆ పూరికే కాదు ఆ చుట్టు పక్కల పది గ్రామాలకూ అయిన ఆపర ధన్వంతరి ఆయన రోగి అయ్యపట్టుకు చేసే బాలు సగం రోగం నయమౌతుందనే నమ్మకం జనంలోఉంది అయిన వైద్యం ఉచితంగా ఎవ్వరైనా డబ్బున్నవారు పదో పరకోయిస్తే దాంతో మందులు కొని వైద్యం చేసేవాడు! ఈ ప్రకాశేలో ఆయన ఆసేగూడా బాల పరకు హరించుకుని పోయింది! మనసలు, కరణంగార్లు యింట్లో అందరికీ తాతగారమంటు ఎప్పుడూ అవసరమే అంచేత వారికి తాతయ్యపై ఎదు గ్రహపటమంటే చాలా యిబ్బంది అయితే ఆనాటినుంచి తాతయ్య ఊళ్లో కాపురం మానేసి ఆంజనేయస్వామికి దగ్గరలోనే రన పదెకరాల పొలంలో ఓమూల పాక వేసుకుని ఉంటున్నాడు

* * *

క్లాక్ మన్న శబ్దానికి కొండం దరించి రాధ చుట్టూ చూచింది. 'అబ్బ! ఏంబ్బా రా! అర్థం హేమమానానికి అక్కో చెల్లెలో అన్నట్టుంది' రాధకు పదిగజాలదూరంలో ఉన్న జొన్నచేలోనుంచి ఇద్దరు కుర్రాళ్ళు బయటికివచ్చారు. అందులో ఒకడి మెడలో 'కెమెరా' వేలాడుతూఉంది. ఇద్దరూ వంగితే పిగిలిపోయే గొట్టం పాంట్లు ఇరికి చుకున్నారు హిప్పీ జుట్టు పెంచి ఆర్నెల్లు మంచంలో పడి కాపు తీయించుకొని టి. బి. పేషెంటలావున్నారు. "ఏం రాధా, బాగున్నావా?' అన్నాడు 'కెమెరా' ఆడిస్తూ ఒకడు. రాధ పలకలేదు "ఒరి పకాష్! నువ్వు వట్టి పిరికి దద్దమ్మవురా! ఆడపిల్లను అలా నాజూగ్గా పలకరిస్తే ఎక్కి నెత్తిమీద కూర్చుంటుంది 'అంటూ వెరిగా నవ్వాడు రెడోవాడు ఆకుపచ్చ కళ్ళద్దాల్లోంచి మేకలా చూసూ "నన్ను పిరికి అంటానికి నీకు ఎన్ని గుండెలు కావాలి బద్మాష్! కావాలంటే నా తడాఖా చూసావా మరి!' గుండెలు విరుచుకున్నాడు పకాష్. 'ఏదీ! చూపుమరి" పోత్సహించాడు రెండోవాడు. "నేను రాధ పక్కన నిలుచుతాను. నువ్వు మా యిద్దరినీ "టచ్ షాట్ కొట్టు" అటూ కెమెరా ఇచ్చేసి గబగబా రాధ దగ్గరికి వచ్చాడు పక్కనే నిలిచి ఆమె బుజాలమీద చెయ్యి వెయ్యబోయాడు. రాధ కాళిక అయింది పెదుపు కీగలా సాగి పక్కనున్నవాణ్ణి చెంప పగిలేట్లు లాగి కొట్టి ఎడపతేతో చెప్పబోయాడు కొని కెమెరామీదికి గురిచేసి విసిరింది కాని అది వాని ముఖంమీద తగిలి కళ్ళద్దాలు పగిలి ఊడిపడ్డాయి. ఈ హఠాత్ఘటననుంచి తేరుకోక ముందే రాధ గబగబా నడిచి వెళ్ళిపోయింది.

ఆమె పోతుంటే ప్రకాష్ అరవాడు "నేనేగనక మునసబు నాగిరెడ్డి కొడుకును అయితే నీ అంతు చూడందే వదల్నపోవే మాలముండా!"

రెండోవాడు పగిలిన అదం ముక్కలు ఏరుకుంటూనికి కూర్చోబోగానే వెనక ఏదో దప్పుడు వినిపించింది. పొంటపగిలి చారల డ్రాయరు బయటపడింది!

"ఒరే! దీన్ని వదలగూడదు — నిన్ను చెపచెతో కొట్టింది ఎంత పొగ్గరా సూరీ!" పాపం సూరి ఇబ్బందిగా ముఖంపెట్టాడు. "అసలు నాకు దాని చెప్పు తగల్లా ఒట్టు" అన్నాడు "మరి అద్దాలు ఎలాపగిలాయి?" "చెప్పు గజంయారాన ఉండగానే అవే జారి పడ్డాయి" "నీ ముఖం! నీ మోరా!" నీ చేంపకు మట్టి పెళ్ళలు కాపాలా?" దవడ పన్ను ఏమైనా వదిలిందా?" అనేటకారానికి పకాష్‌కు ఒళ్ళు మండింది. "నిన్నిప్పుడు కొడతా దాని చెప్పుతోనే గాడిదనాయాలా?" సూరి నోరు మూసుకున్నాడు

* * *

ఈసంఘటన జరిగిన ఒక వారంతర్వాత ఒకనాడు ఉదయం రాధ ఇలు అలుకుతూ ఉంటే 'లక్ష్మి' వచ్చింది లక్ష్మి వీరయ్య కూతురు. రాధ వయస్సే. అచ్చం మాల పిల్ల. వీరయ్య తాతయ్యకు రెండో గుండె లక్ష్మి రాధమ్మకు ఆరో ప్రాణం తాతయ్య వ్యవసాయ పనులన్నీ వీరయ్యే చేసేవాడు. వీరయ్య ఊళ్ళో అందరికీ ఈరిగాడు వాని అసలు పేరుపెట్టి పిలిచేది ఇద్దరే తాతయ్య-రాధా.

రాధ ఇల్లలకటం పూర్తిచేసి చేతులు కడుక్కునేదాకా లక్ష్మి ఓపలెవుంది ఆమె టవల్‌తో చేతులు తుడుచుకు టూ బయటికివచ్చి లక్ష్మినిచూచి "ఎంత సేపయింది వచ్చి" అన్నది కడుకుగా "ఇప్పుడే రాధమ్మా" అన్నది లక్ష్మి. "అబద్ధం! నువ్వు వచ్చిన అలికిడి నేను విన్నాలే. అయినా నీకు ఎన్ని సార్లు చెప్పాలి?" "ఏమ నీ?" "అలా బయట నుల్చోవద్దు. లోపలికిరా అని" లక్ష్మి నవ్వింది. "చెప్పావు కావమ్మా! ఎందుకో మీయింట్లోకి రావాలంటే నాకే భయంగా ఉంది"— "ఏం? నేను పులిపిల్లనా? మీదబడికి రుస్తానని భయమా?" "అదికాదు రాధమ్మా! ఎన్నిచెప్పినా మీరు పెద్దరులంవోళ్ళు నేనా మాల పిల్లనాయె. ఎవరన్నా చూస్తే బాగుంటదా?" రాధ లక్ష్మిని లోపలికి నెట్టింది. లక్ష్మి గోడకానుకుని కూర్చుంది. మూతోక్లాసు వుసకము తెచ్చి లక్ష్మికి ఇచ్చి "కానియ్యరదువు" గద్దించింది రాధ "అబ్బ! నన్ను సంపుతుంటవు తల్లీ! నేనుమొద్దని నాకు సదువు రాదమ్మా! అంటే వినవు!" అంటూ నే లక్ష్మి పాఠంచదువుతూఉంది చదివేప్పుడు లక్ష్మిని వేరే మాటలు మాట్లాడనియ్యదు రాధ కొంతసేపయింతర్వాత రాధ అడగింది. "ఏం లక్ష్మి! నువ్వు నేచెప్పినట్టు వింటావా?" "చెప్పుమరి! అదేందో తెలియందే ఎట్లా?" నువ్వు ఆ మాలపల్లె వదిలి ఇక్కడికి వచ్చెయ్! ఇద్దరమూ కలిసి వుందాము తాతయ్య ఎప్పుడూ తిరగటమాయె మీ నాన్న తాగుతుతుండె నాకు నువ్వూ నీకు నేను తోడుగా వుందాము—ఏం? లక్ష్మి కన్నులు కన్నీరు నిండింది "ఏమి చెప్పేదమ్మ నువ్వు—నాలో వుండటం నీ కిష్టం లేదా? చస్తే నీకా గడిసెలోనే బాగుంటా? నేను నిన్ను బలవంతం చెయ్యనులే"— లక్ష్మి కనీ రు తుడుచుకుని నవ్వి అన్నది— "అదేంలెదు రాధమ్మా! నీ ఆప్యాయతా అడిగినే నువ్వు నా అక్కవో అమ్మవో అని ఏడ్చేశాను. అంతే మరి తాతయ్య గారికి మానాన్నకూ నువ్వే అడుగు. నెన్నితోనే వుండిపోతాను అది సరేగాని రాధమ్మా! తాతయ్య గారెక్కడికెళ్ళారు!"

"ఆంజనేయస్వామి ఏదోసామాను కావాలని పట్నానికెళ్ళారు పొద్దున్నే, ఏం? పని వుందా?"

"మానాన్న ఎల్లుండి కనిపాగం ఆంజనేయస్వామికి కొబ్బరికాయ కొట్టాలంట" "కొబ్బరికాయకూ తాతయ్యకూ ఏమిటే సంబంధం" అంది రాధ లక్ష్మి బుగ్గనులుముతూ

"లక్ష్మి పక పక నవ్వుతూ రాధ చెయ్యి విదిలించుకొని అన్నది "మేం మాలోళ్ళం కాబట్టి దేవునికి టెంకాయ కొట్టగూడదు తాతయ్యగారే ఆ పని చెయ్యాల్సంట

"ఏవదే ఆ గాడిద నీతో ఆ మాట అన్నది! అడవిలో వుండే బండరాతి దగర ఎవరు ఏంకొడితే ఏమంట! కొబ్బరికాయ కాదు- తలకాయలు పగలగొటనా ఆరాయి కదలు మెదల్దు- నే చెబుతున్నా పో— ఒకటిగాదు పంద కొబ్బరికాయలు కొట్టమను సరేనా?'

"సరే కాని రాధమ్మా! నాతో అనుమానం. నీకు దేవుడంటే నమ్మకం లేదూ?"

"పిచ్చిపిలా! అదేం ప్రశ్న? దేవుడంటే ఎవడోఇ తవరకు నాకేమీ తెలియదు. అసలు తాతయ కేలిదు- అది తెలిస్తే కదా నమ్మకమూ నమ్మకమూ- కాని లక్ష్మి! ఆంజనేయస్వామి అంటే నాకెంతో యిష్టం ఎందుకో తెలుసా? ఏ మహాశిల్పి చెక్కాడో కాని- జీవం ఉట్టిపడేలా ఉందా విగ్రహం. అందుకే ఆ విగ్రహాన్ని చూసూ కాసేపు నన్ను నేనే మర్చిపోతాను—"

"తప్పకుండా- ఇంత అందమైన విగ్రహము ఎక్కడా నేను చూళేదు..."

అన్నదో వురుషకంఠం పకాశ్! వాకిట్లో నిలుచున్నాడు బహుశా పోజులో- లక్ష్మి కూర్చునేదల్లా లేచి- రాధదాపుకు వెళ్ళింది భయపడుతూ రాధతీక్షణస్వరంలో గద్దించింది- "ఎందుకొచ్చా విక్కడికి? వెంటనే బయటికి నడు"

పకాశ్ సిగ్గునటిసూ-"క్షమించు రాధా! నిన్ను అపార్థం చేసుకున్నాను- ఆ రోజు నిన్ను మామూలు ఆడపిల్లగా భావించి అలా చెక్కగా పవరించాను" అన్నాడు తల వంచుకుని.

"అయితే ఇప్పుడు క్షమాపణ చెప్పుకోడానికి వచ్చావా"

తలవూపాడు పకాశ్ అవునన్నట్లు.

"క్షమాపణ చెప్పటం ఇలాగేనా? అదీ ఆకపిలకు?"

పకాశ్ ప్రశ్నార్థకంగా చూచాడు రాధవైపు

"నా కాళ్ళ మీద పడి క్షమాపణ అడిగితే మన్నించే విషయం ఆలోచిస్తాను"

నా కిష్టమే కాని- దీన్ని బయటికి పంపించు అలాగే పటుకుంటాను

"ఓహో! లక్ష్మి పిచ్చిపిల లేవయ్యా- నా కాళ్ళు నువ్వు పట్టుకున్నట్లు ఎవ్వరికీ చెప్పదు లే- ఏం లక్ష్మి చెబుతావా?"

లక్ష్మి చెంపలేసుకుంది.

"నన్ను మాల ముండ ముందు అవమానిస్తావా?"

"నేను మాటం మాలదాని కూతుర్నే కదటయ్యా! అదీగాక నువ్వూమాదిగవాడివే పుట్టావుట కదా? మనలో మనకి పట్టింపు లేమిటి?"

పకాశ్ అదిరి పడ్డాడు- "ఏమిటీ? నువ్వంటున్నది? నన్ను మాదిగాడి కొడుకంటున్నావా?"

"అవును! ముమ్మాటికీ- మీ తాత రెడ్డి- ఆయన భార్య మాదిగది ఆమెకు పుట్టినోడే మీ నాన్న- వాడి కొడుకువు నువ్వు మీ తాతం మాదిగముండా కొడుకువి కాక ఏమవుతావు?"

"ఆ మాట మళ్ళీ కూశావా? నాలుక నరికేసా—" హుంకరించాడు ప్రకాశ్—

రాధ ఎద్దేవగా నవ్వింది- "మీ అమ్మే నాతో చెప్పింది."

"అబద్ధం- వట్టి అభూత కల్పన!"

"ఆ సంగతి మీ అమ్మనే అడిగి నిజం తెలుసుకోవోయ్ పులయ్యా"

"మా అమ్మ లేదు"

"ఎక్కడికి పోయింది?"

"చచ్చి పోయింది!"

"నువ్వూ చచ్చిపోయి- మీఅమ్మను అడిగి నిజం తెలుసుకో యెల్లయ్యా!

నారో వేళాకోళమా!'

"పచ్చినిజం బుద్ధి యా పోపో రా పిచ్చయ్యా!"

"నీ పరువు దక్కుడు జాగర! నేను తల్చుకుంటే".....

"తల్చుకో పో- నీ అబ్బను ఇంతా నోరు జారావంటే... రాధ దంతేన ఉన్న చెర్నకోల తీసింది

పకాశ్ కాలికి బుద్ధి చెప్పాడు.

లక్ష్మి ఇంతసేపూ గజగజ లాడుతోంది "ఎంత పన్చేశావమ్మా! వాడు వట్టి దుర్మార్గుడు చాలా మంది ఆడ పిలలను చెడగొటాడు వాడితో పగ మంచిది కాదమ్మా- నాకు భయమౌతూఉంది"

"వాడికా నువ్వు భయపడేది? వట్టి పిరికి ముండాకొడుకు పారిపొయ్యాడు ఇక ఈ చాయకు రాడు." అన్నది రాధ నిర్లక్ష్యంగా.. ...

(ఇంకా ఉంది)

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము



స్త్రీ పురుషులు నరముల బలహీనత ముచే కృషించుచు దగులు పడవచ్చు ఉబ్బసము దమ్ము కుమ్ము తొలి దర్మ వ్యాధులు కడుపులోనొప్పి దెవుడు పోసు ద్వారాకూడా చికిత్స చేయబడును

శ్రీ బాలాజీ వైద్యశాల డా॥ దేవర టి బి రోడ్ తెనాలి ఫోన్ 551

బాంచి 9డి శివాజీస్ట్రీట్ మద్రాసు-17

35సం॥ అనుభవం

నరి బీజము బుడ్డలు బీజకుబు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును

రమణులకు

రమణ అండ్ కో అసోసియేట్స్

గోలిగూడ సంతు బస్ డిపో ఎదుట, రామ్‌మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆంధ్ర

ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

అమ్మకం

లండన్ వస్త్ర రిటర్న్ చే తయారు చేయబడిన 12 బోర్ హ్యామర్‌లెస్ ఎజెక్టర్ మన దగ్గరలో వున్నది అన్ని జంతువులను పక్షులను వేటాడటకు అనువైనది.

వివరాలకు సంప్రదించండి:

టెలిఫోను నం: 86145

హైదరాబాదు

(R-6351)

ప్రవేశానికి త్వరపడండి

కొత్త గ్రూప్స్ — ఆఖరు తేది

రు 200-00 × 50 నెలలు రు 10,000/- 2-7-73

రు. 100-00 × 60 నెలలు రు 5000/- 7-7-73

కావలెను

ఫీల్డ్ ఆఫీసరు ఏజంట్లు

దరఖాస్తులు

రాధా ఫైనాన్స్ అండ్ చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్

31 ఎమ్ జి రోడ్ సికింద్రాబాద్-500003 ఫోన్: 77891

(artex)

నీలగిరీస్

లాసా

సూపర్ బ్లెండ్ డస్ట్

పరిమళానికి రుచికి

మీకు మీ కుటుంబానికి

అధిక కప్పుల టీని యిస్తుంది.

డీలర్లందరి వద్ద

50, 100 150 50 గ్రాముల

ప్యాక్స్‌లో లభిస్తుంది

నీలగిరి టీ ఎంపోరియం

మోజంజాహి మార్కెట్ హైదరాబాద్

ఉచితం!

అందమైన కేలండరు ఉచితం

పతి గ్రోను

చైల్డ్ బ్రాండ్ అగ్గిపెట్టెపై

పతి పాన్‌షాపునుండి పొందవచ్చును ఈ సువర్ణావకాశమును జారవిడువకండి

పాన్‌షాపు యజమానులకు ప్రత్యేకతగ్గింపు ఏజంట్లు:-

ఎన్.బాల్‌రాజయ్యఅండ్‌కో

బేగంబజార్ పోస్టు ఆఫీసు సమీపంలో

హైదరాబాదు ఫోన్ 51176

హెచ్ ఓ గంజ్‌రోడ్, నిజామాబాదు

ఫోన్: పి. పి 692

(Khan & Sons)

మీ తులను చేసుకొనుట, మిత్రులను అయించుటకు ఎల్లప్పుడూ యివ్వండి

మద్రాసు జాడీబీడీ

శ్రేష్ఠమైనపొగాకుతో తయారైనవి

పతిచోటఅమ్ముబడును ఏ షాపులో నైన అడగండి

ఉత్పత్తిదార్లు.

మద్రాసు జాడీబీడీ ఫ్యాక్టరీ

పాతబోయిగూడ సికిందరాబాద్-8 ఆంధ్ర

ఫోన్ 72694

(JAMSHEED)

క్వాలిటీ కంట్రోలు ఇనస్పెక్టర్లు

హైదరాబాదులోని మా ఫ్యాక్టరీలో క్వాలిటీ కంట్రోలు డిపార్టుమెంట్‌లో టూల్ మరియు గేజ్ ఇనస్పెక్షన్ నిమిత్తం ఇనస్పెక్టర్లు కావలెను

అభ్యర్థులు ఐటిఐ (మెకానికల్ ట్రేడ్) పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి మరియు పముఖ టూల్‌రూమ్‌లో టూల్ మరియు గేజ్ ఇనస్పెక్షన్‌లో కనీసం 3 సంవత్సరాల అనుభవం కల్గివుండాలి. మహారు 5 సంవత్సరాల అనుభవం కల్గిన నాన్ ఐటిఐ అభ్యర్థులు కూడా దరఖాస్తు చేయవచ్చును.

అనుభవం మరియు యోగ్యతలనుబట్టి జీతం ఉంటుంది. శాశ్వతంగా నియమింపబడిన వారికి కంపెనీ నిబంధనల ప్రకారం సెలవు, కంటిబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్, బోనస్, గ్రాట్యుయిటీ వగైరా లాభాలు వుంటాయి.

దరఖాస్తులను అభ్యర్థులు స్వదస్తూరితో పూర్తిచేయాలి వారు దరఖాస్తులలో వయస్సు, యోగ్యతలు, అనుభవం వగైరాల వివరములను తెలియచేయాలి దరఖాస్తులను కవరులోనుంచి 'హెచ్ఇ-18' అని పైన పేర్కొంటూ హైదరాబాదు ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్, పి ఓ బాలానగర్ టౌన్‌షిప్, హైదరాబాదు-500037 వారికి ప్రకటన ప్రచురించిన తేది నుండి వారం రోజులలోగా అందచేయాలి

JAY ENGINEERING

మేము మంచి సేవచేస్తున్నందున ఎంతో అధిగమించాము

ఇంకా మంచి సేవచేయుటకు

మేము దిగువ బ్రాంచీలను ప్రారంభిస్తున్నాము !

2-7-1973 వ తేదీన చాంద్రాయణగుట్ట హైదరాబాద్

5-7-1973 వ తేదీన జేమ్స్‌స్ట్రీట్ (రాణిగంజ్) సికిందరాబాద్

కె. డి. శాండిల్య

సెక్రటరీ అండ్ ట్రెజరర్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హైదరాబాదు సర్కిల్

మీ సేవకై స్టేట్ బ్యాంక్

ప్రతి ఆదివారము వేలం

లేదా మామూలు అమ్మకం

ఉదయం 10-30 నుండి 1-30 గంటల మధ్య

ఇంగియాలో వివిధ స్టేషనులలో బుక్ చేయబడిన ఎంక్వైరీకల్ వస్తువులు యథాతథ భాగాలు మోటారు భాగాలు సైకిలు భాగాలు హార్డ్‌వేర్ జనరల్ మర్చండైజ్ తోలు పాదరక్షలు రెన్‌కోటు గృహోపకరణ వస్తువులు మరియు ఇతర మిసిలేనియస్ ఐటెములు వంటి నూతనంగా వచ్చిన క్లయిము చేయబడని మరియు రెలివడు చేయబడని వస్తువుల వేలం లేదా మామూలు అమ్మకం హైదరాబాద్ మెహబూబ్‌కిమెహిందీ సమీపంలో రాత్‌ఖాన్నా IV-సి-6-788 వద్ద జరుగునని ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారు పకటస్తున్నారు. వస్తువులను పై చిరునామావద్ద పని జేయు ఏ రోజునైనా ఉదయం 10-00 గంటల నుండి 5-00 గంటల వరకు తనిఖీ చేసుకొనవచ్చును. పాటను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు కంపెనీ వారికి హక్కు గలదు

గుప్తరోగముల

చికిత్సా కేంద్రము

శ్రీ పురుషులకుబలహీనతనివారణ: పెండికన్నా ముందు "లేక" పెండ్లి తరువాత మీకు సంభవించిన నరముల బలహీనత "లేక" అంటు వ్యాధులు గమనించినచో దాచుట ఎంతో నష్టము మీ వైవాహిక జీవితాన్ని ఆరోగ్య పరంగా గడుపుటకు మార్గదర్శకులు "శ్రీ డా॥ దేశ్‌ముఖ్‌ను ఎల్ ఎ ఎం. ఎస్) సంప్రదించండి;

నరముల బలహీనతకు, ఎలక్ట్రికల్ మిషన్‌తో చికిత్స చేయబడును.

బసంత్ క్లినిక్, కాచిగూడచౌరస్తా, బసంత్‌టాకీస్‌రోడ్ హైదరాబాద్.

సమయము—ఉ 9-00 నుండి రా॥ 8-30 వరకు

నోటు.—ఆదివారముకూడా తెరిచియుండును

"నాకు అపారమైన ఔషధం "డబ్బు"



అంటున్నాడు ఈ డాక్టరు

మంచి డాక్టరు. లాభసాటి ప్రాక్టీసు. అయితేనేం? ఆయన క్లినిక్‌లో ఒక ఎక్స్‌రే యంత్రం పెట్టుకోడానికి వెంటనే డబ్బుకావాలి. ఆయన మార్గదర్శి సభ్యుడే గనక, ఏం చేయాలో తెలుసు. సులభమైన వాయిదాల చెల్లింపు పద్ధతిమీద, కావలసిన డబ్బు సత్వరం సేకరించుకో గలిగాడు. అవును మార్గదర్శినుంచే!

ఇంకెక్కడనుకుంటున్నారు ?

మార్గదర్శి సభ్యులైతే, మీరూ తెలివిగా లాభసాటి పొదుపు చేయుటయే కాకుండా, అధిక ప్రయాస లేకుండా సత్వరం కావలసిన డబ్బు సేకరించుకో గలుగుతారు. డబ్బు చింతలు లేకుండా చేయడానికి మార్గదర్శి డాక్టరిచ్చే ఔషధం లాంటిది.

డబ్బుకోసమేనా మీ చింత? మార్గదర్శి ఉన్నది మీ చెంత

kiron mcf-14

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

అలీద్ సెంటర్, హైదరాబాదు-500001 ఫోన్: 46225 • రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు 500003 ఫోన్: 76006 • బీ సెంటు రోడ్, విజయవాడ-2 ఫోన్: 72270 • మెయిన్ రోడ్, విశాఖపట్నం-1 ఫోన్: 2424 • మెయిన్ రోడ్ గుంటూరు-3 ఫోన్: 20055

కూపన్ చీటీలు

50000 రు 1000 నెలకి 50 నెలలు

20000 రు 400 నెలకి 50 నెలలు • 5000 రు 100 నెలకి 50 నెలలు

10000 రు 200 నెలకి 50 నెలలు • 2500 రు 100 నెలకి 25 నెలలు

5000 రు 200 నెలకి 25 నెలలు • 2500 రు 50 నెలకి 50 నెలలు